కలగానే సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు

- ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చని ప్రజాప్రతినిధులు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు


ఆత్మకూరు(ఎం) గ్రామ వ్యూ

ఆత్మకూరు(ఎం) : రోజురోజుకు అభివృద్ధి చెందుతున్న ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో నాయకులు ఎన్నికల సమయంలో ఇచ్చిన సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు హామీ కలగానే మారింది. జిల్లా కేంద్రానికి, పవిత్ర పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్టకు దగ్గరగా ఉన్న ఆత్మకూరు(ఎం) మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయడకపోవడంతో స్థానికులు ఇబ్బందులు పడుతున్నారు. మండల కేంద్రమైన ఆత్మకూరు(ఎం)లో మెయిన్‌రోడ్డు నుంచి శివాలయం వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

అభివృద్ధిలో ముందడుగు..

ఆత్మకూరు(ఎం) ఇప్పుడిప్పుడే అభివృద్ధి చెందుతుంది. మండలంలో మొత్తం 23గ్రామాల వరకు ఉంటాయి. జనాభా సుమారు 35వేల వరకు ఉంటుంది. ప్రతి సోమవారం మండల కేంద్రంలో నిర్వహించే సంతకు 23 గ్రామాల నుంచి ప్రజలు మండల కేంద్రానికి ప్రతి రోజు వస్తుంటారు. వాణిజ్య దుకాణాలతో పాటు నివాసగృహాలు సుమారు 1400ల వరకు ఉంటాయి. ఏటా పన్నుల రూపంలో గ్రామ పంచాయతీకి రూ.15లక్షల వరకు ఆదాయం చేకూరుతుంది. పట్టణంలో ఇరుకుగా ఉన్న రోడ్లతో పాటు సెంట్రల్ లైటింగ్ లేకపోవడంతో వాహనదారులు, ప్రయాణికులు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అభివృద్ధిలో భాగంగా ప్రజల సౌకర్యార్థం మండల కేంద్రంలో సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయించాలని స్థానిక ప్రజలతో పాటు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

నెరవేరని హామీ..

గ్రామపంచాయతీ ఎన్నికల సందర్భంగా ప్రజాప్రతినిధులు మెయిన్‌రోడ్డు నుంచి శివాలయం వరకు రోడ్డు వెడల్పు చేయించి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. అయితే ఆ హామీ ఇంత వరకు అమలు చేయలేదు. మెయిన్‌రోడ్డు నుంచి శివాలయం సుమారు 2కిలోమీటర్లు ఉంటుంది. సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేసినట్లయితే మండల కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుందని పలువురు అంటున్నారు.

ఇబ్బందులు పడుతున్నాం



"పట్టణంలో మెయిన్ రోడ్డు నుంచి శివాలయం వరకు 2 కిలోమీటర్లు ఉంటుంది. జనాభా పెరగడంతో రాకపోకలు పెరుగుతున్నాయి. రోడ్డు వెడల్పుగా లేకపోవడంతో ఇబ్బందులు జరుగుతున్నాయి. రోడ్డు వెడల్పు చేసి వెంటనే సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలి.

– దొంతరబోయిన నవ్య, ఉపసర్పంచ్

ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లాం



"మండల కేంద్రంలో మెయిన్‌రోడ్డు నుంచి శివాలయం వరకు రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేయాలన్నది అందరి డిమాండ్. ఈ విషయంలో ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్ రెడ్డి దృష్టికి తీసుకపోయాం. ఈ విషయమై వినతిపత్రం అందజేశాం. నిధుల మంజూరుకు ఎమ్మెల్యే సీఎం దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిసింది.

– యాస కవితాఇంద్రారెడ్డి, ఎంపీటీసీ

నిధులు మంజూరు చేయాలి



"రోడ్డు వెడల్పు చేసి సెంట్రల్ లైటింగ్ సిస్టమ్ ఏర్పాటు చేస్తే మండల కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుంది. ఎమ్మెల్యే సునీత దృష్టికి తీసుకెళ్లాం. నిధులు మంజూరు చేయించి వెంటనే సెంట్రల్ లైటింగ్‌తో పాటు రోడ్డు వెడల్పు చేయించాలని కోరాం.

– జొన్నాయికోడె నగేష్, సర్పంచ్, ఆత్మకూరు(ఎం)

చేనేత రంగాన్ని మరింత అభివృద్ధి చేస్తాం


చేనేత విక్రయశాల భవన శంకుస్థాపనలో పాల్గొన్న మంత్రులు కేటీఆర్, జగదీష్‌రెడ్డి, ఎమ్మెల్యేలు

- చేనేత, ఐటీ శాఖ మంత్రి కేటీఆర్

చౌటుప్పల్ : చేనేత రంగాన్ని మరింతగా అభివృద్ధి చేస్తామని చేనేత, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కె.తారకరామారావు అన్నారు. మండల పరిధిలోని కొయ్యలగూడెం గ్రామంలో రూ.95లక్షలతో నిర్మించనున్న చేనేత విక్రయశాల భవన నిర్మాణ పనులకు మంగళవారం రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం నిర్మాణ వ్యయానికి సంబంధించిన, ఇటీవల మృతిచెందిన ఇద్దరు చేనేత కార్మికులకు మంజూరైన చేనేత బీమా చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై చేనేత నాయకులు, కార్మికులు మంత్రికి వినతిపత్రాలు అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. చేనేత రంగం కోసం ఎన్నో పథకాలు అమలు చేస్తున్నామని, ప్రతి కార్మికుడు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎల్.రమణ, జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, కలెక్టర్ పమేలా సత్పతి, అదనపు కలెక్టర్ దీపక్ తివారీ, ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి, పైళ్ల శేఖర్‌రెడ్డి, చిరుమర్తి లింగయ్య, చేనేత శాఖ కమిషనర్ బుద్ధ ప్రకాష్‌జ్యోతి, ఏడీ విద్యాసాగర్, గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్, డీసీసీబీ మాజీ డైరెక్టర్ పిల్లలమర్రి శ్రీనివాస్, మాజీ జెడ్పీటీసీ బొల్ల శివశంకర్, ఎంపీటీసీ ఈశ్వరమ్మ, ఎల్లగిరి సర్పంచ్ ఇందిర, కృష్ణ, జయశంకర్, భిక్షపతి, వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

వలిగొండ : మండల కేంద్రంలో ఈనెల 11న నిర్వహించనున్న ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ మండలంలోని పలు గ్రామాల్లో మహాసభకు సంబంధించిన పోస్టర్‌ను ఆ సంఘం నాయకులు మంగళవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో దుబ్బ రామకృష్ణ, దుబ్బ దానయ్య, రామనర్సయ్య, భిక్షపతి, సాయి, నర్సింహ, నరేష్, వెంకటేష్ పాల్గొన్నారు.

క్లుప్తంగా

కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలిగా అబ్బాస్‌బేగం


అబ్బాస్‌బేగంకు నియామక పత్రం అందజేస్తున్న కృష్ణారెడ్డి

చౌటుప్పల్ : మున్సిపల్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మహిళా కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిటీ మహిళా అధ్యక్షురాలిగా పట్టణ కేంద్రానికి చెందిన షేక్ అబ్బాస్‌బేగంను ఎన్నుకున్నారు. ఈ మేరకు మంగళవారం టీపీసీసీ ప్రధాన కార్యదర్శి చలమల్ల కృష్ణారెడ్డి ఆమెకు నియామకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ బ్లాక్, మున్సిపల్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, సుర్వి నర్సింహ, నాయకులు ఢిల్లీ చంద్రకళ, కేతరాజు అచ్చయ్య, భాస్కర్‌రెడ్డి, దయాకర్ రెడ్డి, రాజేష్, శ్యామ్, యూసుఫ్ ఉన్నారు.

చెక్కు అందజేత

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని 2వ వార్డు పరిధిలోని జంగాలకాలనీకి చెందిన కడమంచి రమేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. దీంతో ఆ కుటుంబానికి మంగళవారం మన మోత్కూరు వాట్సాప్ గ్రూపు సభ్యులు ఆపన్నహస్తం అందించి అండగా నిలిచారు. ఈ సందర్భంగా దాతలు అందించిన రూ.23,716 చెక్కును మృతుడి భార్యకు కౌన్సిలర్ కారుపోతుల శిరీష్‌శ్రీనివాస్ స్వయంగా అందజేశారు. కార్యక్రమంలో వాట్సాప్ గ్రూపు సభ్యులు దబ్బెటి సోంబాబు, కోమటి మత్స్యగిరి, శ్రీనివాసరావు, రాంప్రసాద్, వెంకటేశ్వర్లు, రమేష్, జనార్దన్ పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో తనిఖీ


తనిఖీల్లో పాల్గొన్న ఏఓ దుర్గేశ్వరీ, ఎస్‌ఐ

తుర్కపల్లి : మండలంలోని గంధమల్ల గ్రామంలో గల మణికంఠ ఎరువుల దుకాణాన్ని మంగళవారం వ్యవసాయశాఖ, పోలీసుశాఖ సంయుక్తంగా ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా దుకాణంలో రిజిస్టర్లు, బిల్లు బుక్స్ పరిశీలించారు. అనంతరం ఏఓ దుర్గేశ్వరీ మాట్లాడుతూ.. ప్యాకింగ్ లేని విత్తనాలు రైతులకు విక్రయిస్తే వారిపై చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎస్.ఐ రాఘవేందర్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పరమేశ్వర్


పరమేశ్వర్


భూదాన్‌పోచంపల్లి : జాతీయ మానవహక్కుల కమిటీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పోచంపల్లికి చెందిన సీనియర్ జర్నలిస్ట్, సామాజికవేత్త గాడిపల్లి పరమేశ్వర్ నియామకమయ్యారు. మంగళవారం ఎన్‌హెచ్‌ఆర్‌సీ జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యాసిన్ ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మొగుళ్ల భద్రయ్య నియామక ఉత్తర్వులను అందజేశారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషిచేయాలి


కాంగ్రెస్‌లో చేరిన బీఆర్‌ఎస్ నాయకులు

ఆత్మకూరు(ఎం) : కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయాలని, అందుకు కార్యకర్తలు కృషి చేయాలని టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం మండల కేంద్రానికి చెందిన బీఆర్‌ఎస్ మాజీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిన్నింటి మోహన్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి పాశం అనంతరెడ్డి, నాయకులు పాశం మల్లారెడ్డి, ఎలిమినేటి శ్రీధర్‌రెడ్డితో పాటు వివిధ పార్టీల యువజన నాయకులు కాంగ్రెస్ పార్టీలో చేరారు. కార్యక్రమంలో ఎంపీపీ తండ మంగమ్మశ్రీశైలం, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, సర్పంచ్ జన్నాయికోడె నగేష్, పార్టీ మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, ఎద్దు వెంకటేశ్వర్లు, కోరె మల్లేశం, లక్ష్మారెడ్డి, భాస్కర్ పాల్గొన్నారు.

ఆలయంలో సహస్ర లింగార్చన


దాతను సన్మానిస్తున్న ఆలయ ప్రతినిధులు

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని శ్రీపాటిమీది భక్తాంజనేయస్వామి దేవాలయంలో చతుర్థ వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. అందులో భాగంగా సహస్ర లింగార్చన, అభిషేకం చేశారు. అనంతరం అన్నదాన నిర్వహించారు. కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయ నిర్మాణ దాత సోమవరపు సత్తయ్య వెంకటమ్మ దంపతులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ బత్తుల శ్రీశైలం, కౌన్సిలర్లు శ్రీధర్‌బాబు, శిరీషపరమేష్, నాగరాజు, రమేష్ భాస్కర్ పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం సుభిక్షం


ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న గొంగిడి మహేందర్‌రెడ్డి

- డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

బొమ్మలరామారం : రైతు పక్షపాతి సీఎం కేసీఆర్ జనరంజక పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉందని డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. మండలంలోని రంగాపూర్ గ్రామంలో మంగళవారం నిర్వహించిన బీఆర్‌ఎస్ ఆత్మీయ సమ్మేళనంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలతో అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతుందన్నారు. సీఎం ముందుచూపుతోనే మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ లాంటి పథకాలతో సాగు, తాగునీటికి కొదవ లేకుండా పోయిందన్నారు. కార్యక్రమంలో ఆత్మీయ సమ్మేళనం ఇన్‌చార్జ్ కొండోజు అంజనేయులు, ఎంపీపీ సుధీర్‌రెడ్డి, వైస్ ఎంపీపీ శోభ చంద్రమౌళి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ సత్యనారయణ, పార్టీ మండల అధ్యక్షుడు పోలగోని వెంకటేష్‌గౌడ్, సెక్రటరీ జనరల్ గుర్రాల లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బాల్ నర్సింహ, వైస్ చైర్మన్ కొండల్‌రెడ్డి, కళ్యాణి, లత నర్సింహ, శ్రీకాంత్‌గౌడ్, భరత్, మహేష్‌గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి


కుట్టుమిషన్లు అందజేస్తున్న రాజశేఖర్‌రెడ్డి

భువనగిరి : మహిళలు ఆర్థికంగా ఎదగాలని రోటరీ క్లబ్ గవర్నర్ తాళ్ల రాజశేఖర్‌రెడ్డి అన్నారు. మంగళవారం పట్టణంలోని విజ్ఞాన్ కాన్సెప్ట్ హైస్కూల్‌లో రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి, భువనగిరి పోర్ట్, భువనగిరి సెంట్రల్, గజ్వేల్ సెంట్రల్, ఇన్నర్ వీల్ క్లబ్ సంయుక్త ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన మహిళలకు రూ.13లక్షల విలువైన కుట్టు మిషన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు స్వయం ఉపాధి ఏర్పాటు చేసుకుని ఆర్థిక స్వాలంబన సాధించవచ్చన్నారు. కార్యక్రమంలో తెలంగాణ రీజియన్ ఎక్స్‌టెన్షన్ మెంబర్ చైర్మన్ ఎంపల్ల బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ గవర్నర్ గడ్డం జ్ఞానప్రకాష్‌రెడ్డి, ఆయా క్లబ్ అధ్యక్షులు బండారు శ్రీనివాస్‌రావు, మండడి వెంకట్‌రెడ్డి, సద్ది వెంకట్ రెడ్డి, వెంకటేష్, కార్యదర్శులు నర్సింగ్‌రావు, రామకృష్ణారెడ్డి, ఫక్కీర్ కొండల్‌రెడ్డి, మాజీ అధ్యక్షుడు శెట్టి బాలయ్యయాదవ్, దిడ్డి బాలాజీ, లావణ్య, పాఠశాల ప్రిన్సిపల్ పగిడాల జలంధర్‌రెడ్డి, పురేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ బ్రిజ్ భూషణ్‌ను వెంటనే అరెస్టు చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న రాములమ్మ

మోత్కూరు : మహిళా రెజ్లర్లను లైంగికంగా వేధింపులకు గురిచేసిన బీజేపీ ఎంపీ బ్రిజ్‌భూషణ్ చరణ్‌సింగ్‌ను వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పట్టణంలోని సుందరయ్య కాలనీలో నిర్వహించిన మహిళా సంఘం సమావేశంలో ఆమె మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఎంపీ బ్రిజ్ భూషణ్ చరణ్‌సింగ్ భారత రెజ్లింగ్ సమాఖ్య అధ్యక్ష పదవి నుంచి ఎంపీని బాధ్యతల నుంచి తప్పించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో కందుకూరి అంజమ్మ, గుండు లక్ష్మి, అలివేలు, శోభ, భారతమ్మ పాల్గొన్నారు.

కనులపండువగా వేంకటేశ్వరస్వామి కల్యాణోత్సవం


తాళిబొట్టు చూపిస్తున్న అర్చకులు

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని పారిశ్రామికవేత్త ఎగమాటి రాంరెడ్డి అరుణ దంపతులు స్వచ్ఛందంగా నిర్మించిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయ ప్రథమ వార్షికోత్సవాల్లో భాగంగా మంగళవారం వేంకటేశ్వరస్వామి కల్యాణాన్ని అర్చకులు కనుల పండువగా నిర్వహించారు. ముందుగా శాంతిపటం, ద్వారా పూజ, మూర్తికుంభారాధన హోమం, నిత్య పూర్ణాహుతి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోలిపురం చంద్రారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ తీపిరెడ్డి సావిత్రిమేఘారెడ్డి, వైస్‌చైర్మన్ బొల్లెపల్లి వెంకటయ్య, గుండగోని రామచంద్రుగౌడ్, గనగాని నర్సింహ, హన్మకొండ శ్రీనివాస్, గుండా మల్లేషం, ముప్పా వెంకట్‌రెడ్డి, మర్రి అనిల్, వెంకన్న, మధుసూదన్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, ప్రవీణ్, సోమిరెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బీర్ల అయిలయ్య జన్మదినం


రాజాపేటలో కేక్ కట్ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

బొమ్మలరామారం : టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఆలేరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు మల్లేష్, సర్పంచ్ మహేష్, కవితా వెంకటేష్‌గౌడ్, ఆగంరెడ్డి పాల్గొన్నారు.

రాజాపేట : మండలంలోని పలు గ్రామాల్లో మంగళవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ సభ్యుడు బీర్ల ఐలయ్య జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. మండల కేంద్రంలో జిల్లా నాయకుడు రాంజీనాయక్ చౌహాన్ ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో మహేందర్‌గౌడ్, వీరేషం, పెంటయ్యగౌడ్, నర్సిహులు ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలను యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.

యాదగిరిగుట్ట : పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజకవర్గ ఇన్‌చార్జ్ బీర్ల అయిలయ్య అన్నారు. మంగళవారం ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహించిన రక్తదాన శిబిరంలో పాల్గొని మాట్లాడారు.

గుండాల : మండల కేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. బండకొత్తపల్లిలో ప్రజలకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో సూదగాని రామచంద్రయ్య, అనిల్‌కుమార్ ఉన్నారు.

తుర్కపల్లి : మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి బీర్ల అయిలయ్య జన్మదినాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, పార్టీ మండల అధ్యక్షుడు శంకర్ నాయక్, ఎంపీటీసీలు శ్రీనివాస్, మోహన్‌బాబ ఎనాయక్, ప్రతిభారాజేశ్‌నాయక్, ప్రధాన కార్యదర్శి భాస్కర్‌రెడ్డి, మండల మహిళ అధ్యక్షురాలు ఐనాల చైతన్యమహేందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల్లోనే నాణ్యమైన విద్య


మోటకొండూర్ : బడి-బాట కార్యక్రమంలో పాల్గొన్న ఉపాధ్యాయులు


మోత్కూరులో ప్రచారం నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు

మోటకొండూర్ : ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మధ్యాహ్న పౌష్టికాహారం భోజన అందుతుందని మోటకొండూర్ ఉన్నత పాఠశాల హెచ్‌ఎం రఘురాంరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు ఆరేగూడెం, మహబూబ్‌పేట, వర్టూర్ గ్రామాల్లో బడి-బాట కార్యక్రమాన్ని నిర్వహించి పిల్లల తల్లిదండ్రులతో మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి పిల్లల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో ప్రభాకర్‌రెడ్డి, సత్యనారాయణ, వినోద్‌కుమార్, దానయ్య ఉన్నారు.

ఆత్మకూరు(ఎం) : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో బడి బాట కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాల ల్లోని విద్యార్థులకు కల్పిస్తున్న వసతుల గురించి, నాణ్యమైన విద్యపై ర్యాలీ నిర్వహించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు, పాఠశాల హెచ్‌ఎం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలోని అంగడి బజార్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా మంగళవారం 8వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు కల్పించే మౌలిక వసతులను వివరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఆర్.రవీందర్‌రెడ్డి, ఉపాధ్యాయులు కె.అరుణాదేవి, కె.సౌజన్య, బి.లలిత, జ్యోతి, అంగన్‌వాడీ ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలి


ఆత్మకూరు(ఎం) : సమావేశంలో మాట్లాడుతున్న ఐబీ డీఈఈ సునీల్

ఆత్మకూరు(ఎం) : తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 8న మండలంలో నిర్వహించే చెరువుల పండుగను ఘనంగా నిర్వహించాలని ఐబీ డీఈఈ ఎం.సునీల్ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జరిగిన సన్నాహక సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. గ్రామానికి ఒక చెరువు చొప్పున ఎంపిక చేసుకుని చెరువు కట్టను మామిడి తోరణాలతో అలంకరించుకొని సంబరాలు చేసుకోవాలని అన్నారు. అనంతరం మండల కేంద్రంలోని వీరులచెరువును పరిశీలించారు. సమావేశంలో ఎంపీడీఓ బండారు యాదగిరి, ఏఈ ఎస్.శిల్పా, ఏఈ వెంకటరమణ, ఎంపీఓ పద్మావతి, ఆర్ఐ చిప్పలపెల్లి యాదగిరి, ఏపీఎం పక్కీరయ్య తదితరులు పాల్గొన్నారు.

విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు ప్రారంభం


అమ్మవారి ఊరేగింపులో పాల్గొన్న మహిళలు

రామన్నపేట : మండల కేంద్రంలో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్పస్వామి దేవాలయం విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. శైవాగమ ప్రతిష్ఠాచార్యులు దేవగిరి సంతోష్‌శర్మ, శ్యాంశర్మ, మఠం శిధర్‌స్వామి గోపూజతో ఉత్సవాలను ప్రారంభించారు. అనంతరం యాగశాల ప్రవేశము, అఖండ దీపారాధన, త్రిశూల పూజలను నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బైరబోయిన లక్ష్మణ్, అధ్యక్షుడు వీరేష్, సర్పంచ్ గోదాసు శిరీషాపృథ్వీరాజ్, అయ్యప్ప మాలధారులు పాల్గొన్నారు.

వెల్లంకిలో..

మండలంలోని వెల్లంకి గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మతల్లి దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపనోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. గ్రామదేవతలకు బోనం సమర్పించిన అనంతరం అమ్మవారి విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. ఊరేగింపులో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని బిందెలతో నీళ్ల ఆరబోశారు. కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా


తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

సంస్థాన్ నారాయణపురం : మండలంలోని కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని వేగవంతంగా కొనుగోలు చేయాలని కోరుతూ రైతులు మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ధాన్యాన్ని కార్యాలయం ఎదుట కుప్పగా పోసి నిరసన వ్యక్తం చేశారు. అనంతరం పలువురు రైతులు మాట్లాడారు. ధాన్యం కొనుగోలు చేసినప్పటికీ లారీల్లో తరలించకపోవడంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని వాపోయారు. ఈ ధర్నాకు సీపీఎం, కాంగ్రెస్ నాయకులు మద్దతు తెలిపారు. అనంతరం వివిధ డిమాండ్‌తో కూడిన వినతిపత్రాన్ని తహసీల్దార్ శ్రీనివాస్‌రాజుకు అందజేశారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కోశాధికారి దోనూరి నర్సిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దోడ యాదిరెడ్డి, జి.శ్రీనివాసాచారి, పుష్పరెడ్డి, పుల్లరెడ్డి, తదితరులున్నారు.

సంక్షిప్త సమాచారం

ఎల్‌ఈడీ టీవీ అందజేత

భువనగిరి : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన డయాలసిస్ కేంద్రానికి మంగళవారం బీఆర్‌ఎస్ మండల నాయకుడు ర్యాకల శ్రీనివాస్ ఎల్‌ఈడీ టీవీని అందజేశారు.

దరఖాస్తుల ఆహ్వానం

రామన్నపేట : రామన్నపేట, ఆత్మకూరు(ఎం) మండలంలోని ఎస్సీ బాలికల వసతిగృహాల్లో ప్రవేశానికి ఆసక్తిగల విద్యార్థులు దరఖాస్తు చేసుకోవాలని వసతి గృహ సంక్షేమఅధికారి డి.రాజాలుబాయి మంగళవారం తెలిపారు. 3వ తరగతి నుంచి పదోతరగతి వరకు చదివే విద్యార్థులు ఈనెల 12వ తేదీలోగా బోనోఫైడ్, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలతో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

భువనగిరి : కొనుగోలు కేంద్రాలలో నిల్వ ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని సీపీఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ అన్నారు. మంగళవారం మండలంలోని వడపర్తి గ్రామంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన సందర్శించి మాట్లాడారు. కార్యక్రమంలో పాండాల మైసయ్య, మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గడ్డివాము దగ్ధం

మోత్కూరు : గుర్తు తెలియని వ్యక్తులు గడ్డివామును దహనం చేశారు. ఈ సంఘటన మున్సిపల్ కేంద్రంలో మంగళవారం చోటు చేసుకుంది. మున్సిపల్ కేంద్రానికి చెందిన రైతు పంగ సుంకయ్య వ్యవసాయ బావి వద్ద సుమారు 150మోపులకు పైబడిన గడ్డివాము ఏర్పాటు చేసుకున్నాడు. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు దహనం చేశారని రైతు వాపోయాడు.

బస్‌షెల్టర్ ప్రారంభం

భువనగిరి : పట్టణంలోని ఏరియా ఆస్పత్రి సమీపంలో ప్రధాన రహదారి పక్కన రోటరీ క్లబ్ ఆఫ్ భువనగిరి ఆధ్వర్యంలో నిర్మించిన బస్‌షెల్టర్‌ను మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా క్లబ్ గవర్నర్ రాజశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ.. రోటరీ క్లబ్ సామాజిక సేవలో ముందంజలో ఉంటుందన్నారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు బండారు శ్రీనివాస్‌రావు, సద్ది వెంకట్‌రెడ్డి, ఎన్నిక గవర్నర్ శరత్‌చౌదరి, కార్యదర్శి నర్సింగ్‌రావు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

భువనగిరి : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన బుగ్గ స్వామి(65) మంగళవారం అనారోగ్యంతో మృతి చెందాడు. దీంతో మృతుడి కుటుంబానికి చందుపట్ల పీఏసీఎస్ ఆధ్వర్యంలో డివిడెండ్ నిధి కింద రూ.30వేల ఆర్థిక సహాయాన్ని సంఘం చైర్మన్ మండడి లక్ష్మీనర్సింహారెడ్డి అందజేశారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు ఎలిమినేటి మల్లారెడ్డి, డైరెక్టర్లు శంకరయ్య, లక్ష్మి, వెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

పెరటి తోటలపై అవగాహన

గుండాల : మండల కేంద్రంలోని మినీ అంగన్‌వాడీ కేంద్రంలో మహిళలకు హరితహారం కార్యక్రమంలో భాగంగా ఇళ్లల్లో కిచెన్ గార్డెన్, పెరటి తోటలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ సునీత, కిషోరబాలికలు, తల్లులు ఉన్నారు.

విద్యుత్ వైర్లు తెగిపడి గొర్రెలు మృతి

వలిగొండ : ఈదురుగాలులకు విద్యుత్ తీగలు తెగిపడి 5గొర్రెలు మృతి చెందాయి. ఈ ఘటన మండలంలోని పహిల్వాన్‌పురం మధిర ఘాదిబావి గ్రామంలో మంగళవారం చోటు చేసుకుంది. గ్రామానికి చెందిన పల్లె జంగయ్య తన గొర్రెలను దొడ్డిలో తోలగా ఆకస్మాతుగా ఈదురుగాలులతో కూడిన వర్షం రావడంతో చెట్టుకొమ్మ విరిగి విద్యుత్ వైర్లపై పడింది. దీంతో ఆ వైర్లు దొడ్డిలోని 5గొర్రెల మీద పడడంతో అక్కడికక్కడే మృతి చెందాయి.

సీసీరోడ్డు పనులు ప్రారంభం

భూదాన్‌పోచంపల్లి : పట్టణంలోని 12వ వార్డులో ఎస్‌డీఎఫ్ నిధులతో చేపట్టిన సీసీరోడ్డు, డ్రెయినేజీ పనులను మంగళవారం కౌన్సిలర్ దేవరాయ కుమార్ ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ పట్టణ కార్యదర్శి సీత శ్రవన్, వార్డు అధ్యక్షుడు దోర్నాల గణేష్, నాయకులు తుమ్మ అంబదాస్, సీత పాండు, బాలరాజు, పాండు ఉన్నారు.

ఆశ్రమంలో పండ్లు పంపిణీ

వలిగొండ : మండలంలోని టేకులసోమారం గ్రామానికి చెందిన పారిశ్రామికవేత్త చేగూరి మల్లేశం జన్మదినం వేడుకలు ఆయన అభిమానులు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో గల సాధన మానసిక దివ్యాంగుల ఆశ్రమంలో దివ్యాంగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో నరగోని మురళి, చేగూరి వంశి రాజ్, మురళి, బాలకృష్ణ, నర్సింహ, వినయ్, సమీర్, నాని, ప్రసాద్, ప్రశాంత్, భాను పాల్గొన్నారు.

శవపేటిక బహూకరణ

మోత్కూరు : మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన కందికంట్ల రామచంద్రయ్య, భూలక్ష్మమ్మ దంపతుల జ్ఞాపకార్థంగా వారి కుమారులు కందికంట్ల వీరస్వామి, వెంకటేష్, గణేష్, నరేష్‌లు మంగళవారం గ్రామపంచాయతీకి సుమారు రూ.50వేల విలువ గల శవపేటికను బహూకరించారు. ఈ సందర్భంగా శవపేటికను సర్పంచ్ మర్రిపల్లి యాదయ్యకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంతటి నర్సయ్య, ఉపసర్పంచ్ ఎడ్ల భగవంత్, నాయకులు నర్సింహారెడ్డి, వీరయ్య పాల్గొన్నారు.

విరాళం అందజేత

బీబీనగర్ : మండలంలోని పడమటిసోమారం గ్రామంలో గల శ్రీలింగబస్వేశ్వర స్వామి ఆయల ప్రాంగణంలోని ధ్వజస్తంభానికి ఇత్తడి తొడుగు ఏర్పాటుకై రైతు మండల సమన్వయ సమితి కోఆర్డినేటర్ బొక్క జైపాల్‌రెడ్డి మంగళవారం రూ.2లక్షలు విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ వాకిటి బస్వారెడ్డి, కొలను దేవేందర్ రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, సుభాష్ పాల్గొన్నారు.